


# వాడుక

**మూలవాక్యము:- యోహా 18:39**

అయినను పస్కా పండుగలో నేనొకని మీకు విడుదల చేయు **వాడుక** కలదు గదా;

**వాడుక అనగా అలవాటు :-**

## ❖ యేసయ్య వాడుకలు

**1. యెరూషలేముకు వెళ్లే వాడుక :**

**లూకా 2:42** ఆయన (యేసు) పండ్రెండేండ్లవాడై యున్నప్పుడు ఆ పండుగ నాచరించుటకై వాడుక చొప్పున వారు యెరూషలేమునకు వెళ్లిరి.

**2. సమాజమందిరములో చదివే వాడుక:**

**లూకా 4:16** తరువాత ఆయన తాను పెరిగిన నజరేతునకు వచ్చెను. తన (యేసు) వాడుక చొప్పున విశ్రాంతి దినమందు సమాజమందిరములోనికి వెళ్లి, చదువుటకై నిలుచుండగా

**3. బోధించే వాడుక :**

**మార్కు 10:1** ఆయన అక్కడ నుండి లేచి యూదయ ప్రాంతములకు యొర్దాను అద్దరికిని వచ్చెను. జనసమూహములు తిరిగి ఆయన యొద్దకు కూడి వచ్చిరి. ఆయన (యేసు) తన వాడుక చొప్పున వారికి మరల బోధించుచుండెను.

**4. ఒలీవల కొండకు వెళ్లే వాడుక :**

**లూకా 22:40** తరువాత ఆయన బయలుదేరి, తన (యేసు) వాడుక చొప్పున ఒలీవల కొండకు వెళ్లగా శిష్యులును ఆయన వెంట వెళ్లిరి.

## ❖ పౌలు వాడుక – తర్కించే వాడుక :

**అ.కా 17:2** గనుక పౌలు తన వాడుక చొప్పున సమాజపు వారి యొద్దకు వెళ్లి క్రీస్తు శ్రమపడి మృతులలో నుండి లేచుట ఆవశ్యకమనియు,

## ❖ మనకు ఉండకూడని వాడుకలు

**1. సాతాను వాడుక – ఇశ్రాయేలీయుల వాడుక :**

**హోషేయా 4:2 అబద్ధ సాక్ష్యము పలుకుటయు అబద్ధమాడుటయు హత్య చేయుటయు దొంగిలించుటయు వ్యభిచరించుటయు వాడుకయ్యెను; జనులు కన్నము వేసెదరు, మానక నరహత్య చేసెదరు.**

**2. అన్యాయపు వాడుక – ఎఫ్రాయిమీయుల వాడుక :**

**హోషేయా 12:7** ఎఫ్రాయిము వారు కనానీయుల వర్తకులవంటి వారై అన్యాయపు త్రాసును వాడుక చేసెదరు, బాధ పెట్ట వలెనన్న కోరిక వారికి కలదు.

**3. వ్యర్థులైన వారి వాడుక :**

**2 రాజులు 17:15-17** వారు ఆయన కట్టడలను, తమ పితరులతో ఆయన చేసిన నిబంధనను, ఆయన తమకు నిర్ణయించిన ధర్మశాస్త్రమును విసర్జించి వ్యర్థమైన దాని వాడుకల చొప్పున మీరు చేయకూడదని యెహోవా తమకు సెలవిచ్చిన తమ చుట్టునున్న ఆ జనుల మర్యాదల ననుసరించి వారి వంటి వారైరి. వారు తమ దేవుడైన యెహోవా ఆజ్ఞలన్నిటిని యనుసరింపక పోత విగ్రహములైన రెండు దూడలను చేసి దేవతాస్తంభములను నిలిపి ఆకాశ సమూహమునకు నమస్కరించి బయలు దేవతను పూజించిరి. మరియు తమ కుమారులను కుమార్తెలను అగ్ని గుండమును దాటించి శకునమును చిల్లంగితనమును వాడుక చేసుకొని యెహోవా దృష్టికి చెడుతనము చేయుటకై తమ్మును తాము అమ్ముకొని, ఆయనకు కోపము పుట్టించిరి.

## ❖ మన వాడుక :

**యిర్మీయా 22:21** నీ క్షేమకాలములలో నీతో మాటలాడితిని గాని నేను విననని నీ వంటివి; నా (యెహోవా) మాట వినకపోవుటే నీ బాల్యము నుండి నీకు వాడుక.

మీ వాడుక ఏమిటి?